


నల్లగొండ

# సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

24 గురువారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## యాతాకుల సునీల్ రుద్రమదేవి దంపతులకు డ్రాలో దక్కిన గణేష్ లడ్డు



**సూర్యాపేట-సెప్టెంబర్ 23 (సత్యనిష్ట)** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్,19 వార్డులో గణేష్ విగ్రహం దగ్గర లడ్డూ కు సంబంధించిన డ్రాలో యాతాకుల సునీల్ - రుద్రమదేవి దంపతులకు దక్కడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్, పీపుల్ ఫౌండేషన్ కోశాధికారి శ్రీమతి యాతాకుల రుద్రమదేవి మాట్లాడుతూ డ్రాలో మాకు లడ్డు లభించడం చాలా అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు భక్తులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గంగకు చేరిన గణనాధుడు

- **గణపతి బొప్పా మోరియా నినాదాలతో దద్దరిల్లిన కోదాడ**
- **తీన్మార్ డప్పుల దరువులకు యువత స్టెప్పులే స్టెప్పులు**
- **కోలాటాలతో, డ్యాన్స్ లతో మహిళల సందడి**
- **రంగులు చల్లుకుంటూ యువత కేరింతలు**
- **బాణాసంచా మోతలతో హోరెత్తిన ప్రధాన వీధులు**
- **భక్తులకు మంచినీరు అందించి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం సోదరులు**
- **భారీ ఊరేగింపులతో పెద్ద చెరువుకు చేరిన గణనాథులు**
- **ప్రశాంతంగా నిమజ్జనం. పోలీసుల గట్టి బందోబస్తు**



**కోదాడ - సెప్టెంబరు 23 (సత్యనిష్ట)** కోదాడ పట్టణం బుధవారం గణేష్ నిమజ్జనం లో భాగంగా జరిగిన ఊరే గుంపు లో గణపతి బొప్పా మోరియా నినాదాల తో కోదాడ పట్టణం దద్దరిల్లింది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భం గా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తి శ్రద్ధల తో, ఉత్సాహ భరిత వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ప్రధాన వీధుల్లో వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యం లో భారీ ఊరే గింపులు నిర్వహించగా, గణనాథుల దర్శనానికి ప్రజలు పెద్ద సంఖ్య లో తరలి వచ్చారు. ప్రత్యేకంగా అలంక రించిన వాహనాల పై గణపయ్య విగ్రహాల ను ప్రతిష్ఠించి, డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, డీజే సంగీతాల నడుమ ఊరేగింపులు సాగాయి. తీన్మార్ డప్పుల దరువుల కు యువత ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ సందడి చేయగా, మహిళలు కోలాటాలు, నృత్యాల తో ఆకట్టు కున్నారు. యువత, చిన్నారులు రంగులు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ నిమజ్జన వేడుక ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు భక్తులు ప్రత్యేక దుస్తులు ధరించి గణనాథుడి ఊరే గింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు చోట్ల బాణా సంచా కాలుస్తూ సంబరాలు జరుపు కోవడం తో పట్టణ ప్రధాన వీధులు సందడి గా మారాయి. మేళ గాళ్లు, డప్పు బృందాలు, మైక్ సౌండ్ సిస్టమ్ లకు భారీగా డిమాండ్ కనిపించింది. వివిధ గణేష్ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యం లో నిమజ్జనానికి తరలి వెళ్లే భక్తుల కు మంచినీరు, ప్రసాదం తదితర సౌకర్యాల ను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కోదాడ కు చెందిన ముస్లిం సోదరులు నిమజ్జనానికి తరలి వెళ్తున్న హిందూ భక్తుల కు మంచి నీరు అందించి మత సామరస్యాన్ని చాటు కున్నారు. పరస్పర సహకారం, సోదర భావంతో నిమజ్జన కార్యక్రమం లో భాగస్వాములయ్యారు. పలు చోట్ల పోటా పోటీగా పులి హోరా ప్రదర్శనలు నిర్వహించడం తో యువత, భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. గణపతి లడ్డూ ప్రసాదాల పంపిణీ కూడా విస్తృతంగా చేపట్టారు. భక్తులు లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. పట్టణం లోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్య లో గణపయ్య లను కోదాడ పెద్ద చెరువు వద్ద నిమజ్జనం కోసం తరలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ విగ్రహాల కోసం కోదాడ మున్సిపాలిటీ పాలక వర్గం ఆధ్వర్యం లో పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలంకరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ప్రదేశం లో పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను క్రమ బద్ధీక రించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసు కోకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు. నిమజ్జన కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల నాయకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తుల కు భోజన వసతి కల్పించారు. గణనాథుల ఊరే గింపులు, భక్తుల జయ జయ ధ్వానాలు, డప్పుల దరువులు, మేళతాళాల మధ్య సాగి చివరకు పెద్ద చెరువు నిమజ్జన ఘాట్ కు చేరు కున్నాయి. భక్తులు గణపయ్య కు చివరి పూజలు నిర్వహించి, కన్నుల పండువగా వీడ్కోలు పలికారు. అనంతరం గణనాథుల ను భక్తి శ్రద్ధల తో గంగమ్మ ఒడికి చేర్చారు. ప్రశాంత వాతా వరణంలో గణేష్ నిమజ్జనం పూర్తవడం తో నిర్వాహకులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తుల ఐక్యత, పరస్పర సహకారం, మత సామరస్యం, శాంతి యుత వాతావరణం లో జరిగిన నిమజ్జన వేడుకలు కోదాడ లో పండుగ వైభవాన్ని చాటి చెప్పాయి. రెడ్డి సెల్ రెడ్డి చెల్లి బ్యాక్ సైడ్ వార్డులో అవార్డు కౌన్సిలర్ తోనం కృష్ణ పెద్దలు చలమ రెడ్డి కృష్ణారెడ్డి ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ బోళ్ల వీరారెడ్డి మాల్యాద్రి రెడ్డి రామయ్య లోకేష్ నరసింహారావు మధుసారు కాంగ్రెస్ పార్టీ పార సీతయ్య పలు వార్డుల కౌన్సిలర్లు, బిజెపి నాయకులు నారాయణ గణేష్ నిమగ్నం పట్టణ కమిటీ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. నడిగూడెం, మునగాల, మోతే, అనంతగిరి, చిలుకూరు, కోదాడ, 6 మండలాలలో పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనాలు జరిగాయి.

## విఘ్నేశ్వరునికి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్



**నల్లగొండ-సెప్టెంబర్ 23(సత్య నిష్ఠ )** నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యకపోవడం చాలా బాధాకరం ఎంతోమంది బహుజన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థి బిడ్డలు ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో సందర్భంలో లక్ష ఉద్యోగాలు ఇస్తా అని హామీ ఇవ్వడం జరిగింది కావున విఘ్నేశ్వరుడు పేద విద్యార్థుల పక్షాన ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయాలని వినాయకునికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి మబ్బు శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ నగర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం




**నల్లగొండ-సెప్టెంబర్ 23 (సత్య నిష్ఠ)** నల్గొండ నగరంలోని 13వ డివిజన్ లో గల విద్యుత్ నగర్ లో బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కంచరకుంట్ల వెంకటరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, కత్తుల రాంబాబు , నిమ్మలగోటి రమేష్, అలంపల్లి గోవర్ధనగిరి ,పాలాది మురళి, గట్టు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## 26న చాకలి ఐలమ్మ జయంతి, 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జయప్రదం చేయండి



**కోదాడ - సెప్టెంబర్ 23 (సత్యనిష్ట)** సెప్టెంబర్ 26వ తేదీన చాకలి ఐలమ్మ జయంతి, 27వ తేదీన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిసి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశం కోసం, ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన యోధుల జయంతి కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి వారు చేసిన త్యాగాలను పోరాటాలను వాటి ఫలితాల ను నేటి తరానికి తెలియ జెప్పాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద పార్టీలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కంకణం కట్టు కున్నారని దేశ సంపద ను కార్పొరేట్ శక్తులకు ధారపోస్తు న్నారని దేశంలో నిరుద్యోగం నిత్య జీవితాల వస్తువుల ధరలు పెరిగి పోతున్నా పట్టించు కోకుండా, ఒక పక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వేస్తూ మరో పక్క మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్రలు చేస్తు న్న పాలకుల నిజ స్వరూపాన్ని నాటి పోరాట యోధుల స్ఫూర్తితో తిప్పి కొట్టడానికి యువత ను సమీక రించు కోవాలని అందుకు మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమా లు వేదిక కావాలని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితిజిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐటీయూసీ జిల్లా కమి టీ సభ్యులు ముత్యాల భాస్కర్, ఎస్.కె గౌస్ పాషా, బత్తిని శ్రీని వాస్ గౌడ్,మహిళా విభాగం జిల్లా నాయకురాలు సరస్వతి పాల్గొన్నారు.

## డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి

- ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డీజేను నిషేధించాలి
- సీఎంకి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి



**హైదరాబాద్-సెప్టెంబర్ 23(సత్యనిష్ఠ)**

అధిక శబ్దంతో నిర్వహిస్తున్న డీజే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిపై అధిక శబ్దం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.వివాహాలు, ఊరేగింపులు, పండుగలు, ఇతర వేడుకల పేరుతో పరిమితులకు మించి డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం వల్ల ప్రజలకు నిద్రలేమి, ఆందోళన, వినికిడి సమస్యలు, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి తీవ్రమైన శబ్దం అదనపు ఆరోగ్య ప్రమాదాలను కలిగించవచ్చని పేర్కొన్నారు.డీజే శబ్దం వల్లే గుండెపోటుతో మరణాలు సంభవిస్తున్నాయని నిర్ధారణ లేకుండా చెప్పడం కాకుండా, అధిక శబ్ద కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.డీజే వినియోగంపై కఠిన నియంత్రణలు విధించాలని,నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో నిర్వహించే కార్యక్రమాలను అరికట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని జాజుల లింగంగౌడ్ కోరారు.

## సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



**కోదాడ-సెప్టెంబరు 23 (సత్యనిష్ట)** నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన రైతు వాసికర్ల శేషుకుమార్ నిర్వహిస్తున్న సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ, హైదరాబాద్, లయోలా కళాశాల, సికింద్రాబాద్, ఐటీఎం, జీడి గోయ్యాంక్ వ్యవసాయ కళాశాల లకు చెందిన విద్యార్థులు, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తల తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, వేరు శెనగ, పండ్ల మొక్కలు, కూరగాయల పంటలను పరిశీలించారు. పంటల పెరుగుదల, నేల ఆరోగ్యం, నీటి వినియోగం, పురుగులు--తెగుళ్ల పరిస్థితిపై క్షేత్ర స్థాయిలో అవగాహన పొందారు. అనంతరం రైతుతో పంటల సాగు విధానాలు, ప్రకృతి వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. పంట అవశేషాలను సద్విని యోగం చేసు కోవడం, నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం, జీవ ఆధారిత ఇన్‌పుట్‌లను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరచు కోవచ్చని కేవీకే శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వివిధ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం, వాటి వినియోగం గురించి విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కలిగిందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఎ. నరేష్ రైతులు వాసికర్ల శేషుకుమార్, లక్ష్మీ ప్రియా, వెంకటేశ్వర్ రెడ్డి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యం. గోపయ్య, మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా మేకల అభినవ్ 25వ వర్ధంతి

- **ఆసియన్ చెస్ ఛాంపియన్ అభినవ్ లేని లోటు క్రీడా రంగానికి తీరనిది**
- **అభినవ్ ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలి**
- **కోదాడ ఖ్యాతి ఖండాంతరాలకు తీసుకెళ్ళిన క్రీడా జ్యోతి అభినవ్**
- **మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు**

**కోదాడ - సెప్టెంబర్ 23 (సత్యనిష్ట)** కోదాడ పట్టణానికి చెందిన అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు, ఆసియన్ చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ 25వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే చెస్ క్రీడ లో అసాధారణ ప్రతిభ కన బరిచి ఆసియా స్థాయిలో ఛాంపియన్‌గా నిలిచిన మేకల అభినవ్ కోదాడ ప్రాంతానికి, తెలంగాణ



రాష్ట్రానికి భారత దేశానికి గర్వ కారణంగా నిలిచారని అన్నారు. అభినవ్ క్రీడా ప్రతిభ, పట్టుదల, క్రమ శిక్షణ నేటి యువతకు ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. అత్యంత ప్రతిభా వంతుడైన అభినవ్ అకాల మరణం క్రీడా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి లో చెస్ పోటీల్లో పాల్గొని కోదాడ పేరును ఖండాంతరాలకు పరిచయం చేసిన క్రీడా జ్యోతి గా అభినవ్ చిరస్మరణీయుడని అన్నారు. ఆయన సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసు కొని యువ క్రీడాకారులు క్రీడా రంగం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అభినవ్ జ్ఞాపకాలను చిర స్థాయి గా నిలిపేందుకు ఆయన వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద గల అభినవ్ విగ్రహానికి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణా లతో కలిసి పూలమాల లు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. దొంగరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో పిసిసి డెలిగేట్ చింత కుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగ మల్లేశ్వరి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్త వరపు పాండు రంగారావు, ఎంఈఓ సలీం షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, నయీమ్, కౌన్సిలర్లు కందుల కోటేశ్వర రావు, తూణం కృష్ణ, గంధం పాండు, తోట శ్రీను, నేహా నాజ్, బొలిశెట్టి కృష్ణయ్య, బొలిశెట్టి నాగేంద్రబాబు, హసనాబాద రాజేష్, బద్దం భద్రారెడ్డి, పంది తిరపయ్య, బాగ్దాద్, భాజాన్, కోటేశ్వర రావు, రామినేని సత్య నారాయణ, వెంకట నారాయణ, పత్తిపాక జనార్ధన్, బాదే రాము, వనం నాగేశ్వర రావు, తిపిరి శెట్టి రాజు, సాదే లక్ష్మీ నారాయణ, చంద్రశేఖర్ వీరబాబు రాములు సుబ్బమ్మ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు

**నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**కోదాడ - సెప్టెంబర్ 23 (సత్యనిష్ట)** తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకే అన్ని వర్గాల ప్రజల కు సంక్షేమ పథకాలు అంద జేస్తుందని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రజా ప్రభుత్వం (కన్సల్టేషన్) నూతన స్మార్ట్ రేషన్ కార్డులను కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రతి రేషన్ కార్డు దారుడు స్మార్ట్ రేషన్ కార్డు తీసు కోవాలని అన్ని రకాల సమాచారం తో స్మార్ట్ కార్డు రూపొందించినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారం తో గ్రామం లో అభివృద్ధి కి కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, డీలర్లు మాధవి, కల్పన, ఆశా కార్యకర్త లక్ష్మీ నాయకులు గుండు విజయ రామారావు, దున్నా రాజు, జలీల్, కాసాని పుల్లయ్య, దస్తగిరి, పందిటి శ్యామ్, దున్నా వీరమ్మ, గంటే పంగు ముత్యాలమ్మ, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



- **భారీగా హాజరైన కాలనీవాసులు, భక్తులు**

**నల్లగొండ-సెప్టెంబర్ 23( సత్య నిష్ఠ )**

నల్లగొండ నగరంలోని పానగల్ రోడ్ లో గల శ్రీనగర్ కాలనీలో చత్రపతి శివాజీ గణేష్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జన వేడుకల్లో కాలనీవాసులు, భక్తులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బచ్చుపల్లి లింగారావు, కోశాధికారి పగిడి శ్రీనివాస్, పగిడి యాదగిరి , కన్నరాజు కృష్ణ, డి వెంకట్ రెడ్డి, కొండ నరసింహస్వామి , వింజమూరు యాదగిరి,గుండు నాగరాజు, సైదులు , గోపాలకృష్ణ ,దామోదర్ రెడ్డి, జిన్నా వెంకట్ రెడ్డి ,యాట వెంకట్రెడ్డి, కొంపల్లి లింగయ్య , వెంకటేష్ ,రామ్ రెడ్డి, బూతురాజు రమేష్ సురేష్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ కిరణ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు నమోదు చేయాలి

- **ఐటిడిఏ పిఓ కు బాధితులతో కలిసి ఆదివాసీ సంక్షేమ పరిషత్ వినతిలి**

**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులగుట్టకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు కొమ్మరాజు కిరణ్ బాబు తన పరిధికి మించి, అర్హత లేని వైద్యం అందించి ఇద్దరు అమాయక ఆదివాసీలు తెల్లం శ్రీకాంత్, బంధం లక్ష్మణ్ మృతికి కారణమైన ఘటనపై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పిఓ కి ప్రత్యక్షంగా మరియు జిల్లా ఎస్పీకి ,ఏఎస్పీ కి పోస్ట్ ద్వారా ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు బాధితులు తరపున అధికారిక ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. మృతుడు తెల్లం శ్రీకాంత్ భార్య తెల్లం స్వర్ణ మరియు మృతుడు బంధం లక్ష్మణ్ సోదరుడు బంధం రాముడుల తరపున ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు నాయకత్వం లో బాధితులు బుధవారం చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు మాట్లాడుతూ, శ్రీకాంత్ మృతిపై కూనవరం పోలీసులు నమోదు చేసిన ప్రథమ సమాచార నివేదిక



(ఎఫ్.ఐ.ఆర్. నెంబర్ 38/2026) లో కేవలం బలహీనమైన బి.ఎన్.ఎస్. సెక్షన్ 106(1) మాత్రమే పెట్టారని, ప్రాధాన్యత కలిగిన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్ట నిబంధనలను విస్మరించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. అంతేకాకుండా, అదే ఆర్ఎంపీ తప్పుడు వైద్యం వల్ల మరణించిన బంధం లక్ష్మణ్ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. అమాయక ఆదివాసీల ప్రాణాలు తీసిన ఆర్ఎంపీపై విధిగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు చట్టపరమైన తీవ్రమైన సెక్షన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో చట్టపరమైన న్యాయం చేకూర్చేందుకు ఎఫ్.ఐ.ఆర్. 38/2026 కి అదనపు సెక్షన్లు కలిపి, అలాగే బంధం లక్ష్మణ్ మృతిపై నూతన కేసు నమోదు చేయాలని వారు అధికారులను కోరారు. రెండు కేసులలోనూ బి.ఎన్.ఎస్. సెక్షన్ 105 (అర్హత లేని వైద్యంతో మరణానికి కారణమవ్వడం), బి.ఎన్.ఎస్. సెక్షన్ 106(1) (నిర్లక్ష్య వైద్యం వలన మరణం), బి.ఎన్.ఎస్. సెక్షన్ 110 (ప్రాణాంతక హాని తలపెట్టడం), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సెక్షన్ 3(2)(ఐ) (ఎస్టీ వర్గానికి చెందిన వ్యక్తిపై తీవ్ర నేరానికి పాల్పడటం), మరియు నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం సెక్షన్ 34 / ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం అనధికారిక వైద్య ప్రాక్టీస్) కింద పకడ్బందీ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ క్లినిక్‌ను తక్షణమే సీజ్ చేయాలని, అనాథలుగా మారిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెరో ?30,00,000/- (ముప్పై లక్షల రూపాయల) ఎక్స్‌గ్రేషియా మరియు ఎస్సీ/ఎస్టీ చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు ఆర్ఎంపీ కిరణ్‌ను తక్షణమే అరెస్టు చేసి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును ఖచ్చితంగా వర్తింపచేయకపోతే బాధితుల తరపున ఉన్నత న్యాయస్థానా న్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. బాధిత ఆదివాసీ కుటుంబాలకు సరైన న్యాయం జరిగే వరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాటం ఆపేది లేదని జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు స్పష్టం చేశారు.

# భక్తులకు మంచినీటిని సరఫరా చేసిన ముస్లిం యువకులు




**కోదాడ-సెప్టెంబర్ 23( సత్య నిష్ఠ )**

కిదుమత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ సెంటర్లో ముస్లిం యువకులు ఉచిత మంచినీటి సరఫరా వినాయక నిమగ్న సందర్భంగా భక్తులకు మంచినీటి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ షఫీ బ్రదర్స్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు హిందూ ముస్లిం భాయి భాయిగా ఉంటారని ఏ రోజు కూడా గొడవలు కాకుండా కోదాడ ప్రదేశము చాలా ఆనంద వాతావరణంలో ఉంటుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కి ద మత్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్స్ ఫౌండర్ ఎండి షకీల్ ఎం మజ హర్ ఎండి మహమూద్ ఎండి అత్ హర్ ముస్లిం యూత్ సభ్యులు షారు వాజిద్ షఫీ ఎండి షాకీర్ నసీర్ ఆఫీస్ నాయకులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ డిసిసిబి ఛైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎజాస్ కౌన్సిలర్ షేక్ షఫీ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు షేక్ అలీ భాయ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒరుగంటి ప్రభాకర్ గణేష్ ఉత్సవ కమిటీ కనగాల నారాయణరావు నూనె సులోచన ప్రవీణ్ పాల్గొన్నారు.

# అనధికార కరెంట్ కోతలతో ఎండిపోతున్న పంటలు

**-రైతులకు 24 గంటల విద్యుత్ అందించి పంట పొలాలను కాపాడాలి**

**భువనగిరి-సెప్టెంబర్ 23( సత్య నిష్ఠ )**

విచ్చలవిడిగా విధిస్తున్న అనధికార కరెంట్ కోతల వల్ల పంట పొలాలు నిలువునా ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసి పంట పొలాలను కాపా డాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యలు ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు.బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం భువన గిరి మండల కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన హామీలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు అస్సలు పొంతన లేదని మండిపడ్డారు. నమ్ముకు న్న వర్షాలు లేక, భూగర్భ జలాధారాల పై ఆధారపడి రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఇప్పుడు కరెంట్ కోతల కారణంగా కండ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన



వ్యక్తం చేశారు. మోటార్లు నడవడానికి సరిపడా విద్యుత్ అందకపోవడంతో, చేతికొచ్చే దశలో ఉన్న పంటలు దెబ్బతి ంటున్నాయని, దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయే ప్రమా దం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. రైతు సంక్షేమ ప్రభుత్వంఅని చెప్పుకుం టున్న పాలకులు క్షేత్రస్థాయిలో కరెంట్ కోతలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని వారు విమర్శించారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతు లు రాత్రి వేళల్లో కూడా పొలాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని, ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల అన్నదా తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి మండల వ్యాప్తంగా అన్ని వ్యవసాయ కనెక్షన్లకు ఎలాంటి కోతలు లేకుండా తక్షణమే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని, విద్యుత్ కొరత వల్ల ఇప్పటికే ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలిం చి, నష్టపోయిన రైతులకు తగిన ఆర్థిక సాయం అందించాలి, లో-వోల్టేజీ మరి యు సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులకు నిరంతరాయ ంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేసినారు. అన్నదాతలను ఆదుకోవడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే, రైతాంగాన్ని ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.